ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
మంగళవారం | 10 డిసెంబరు, 2024 | పేజీలు : 5

## నేడు సిపిఐ మండల కౌన్సిల్ సమావేశం

**ప్రజాపక్షం/చండూరు:** చండూరు మండల కేంద్రంలోని భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయం మాదగోని నర్సింహ్మా భవనంలో నేడు మధ్యాహ్నం 12.30 గంటకు మండల కౌన్సిల్ సమావేశంను ఏర్పాటు చేయడం జరిగిందని సిపిఐ మండల కార్యదర్శి నల్పరాజు సతీష్ కుమార్ తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా సిపిఐ జాతీయ సమితి సభ్యులు ,మునుగోడు మాజీ ఎంఎల్ఎ పల్లా వెంకట్‌రెడ్డి , సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం , జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యుడు నల్పరాజు రామ లింగయ్య హాజరు కానున్నారని తెలిపారు. అందరూ సమావేశానికి హాజరు కావాలని సతీష్ కోరారు.

## ఆర్థికసాయం



**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండలంలోని నీర్నెముల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి బొజ్జ కోటమ్మ భర్త బొజ్జ శ్రవణ్‌కుమార్ అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శ్రవణ్‌కుమార్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి రూ.1.10లక్షల ఆర్థిక సహాయం అందచేశారు.



## ‘పేస్కేల్’ చెల్లించాలి

**ప్రజాపక్షం /నార్కట్ పల్లి :** కాంట్రాక్టు పద్ధతిలో సమగ్ర శిక్ష అభియాన్ శాఖలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయకుండా పేస్కేలును ఇవ్వని పక్షాన రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం మండలంలోని మండల వనరుల కేంద్రం ముందు రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి కూకుట్ల నరసింహ, మండల పి ఆర్ టి యు శాఖ అధ్యక్ష కార్యదర్శులు ఏనుగు శ్రీనివాసరెడ్డి ,ఎస్ రామచంద్రారెడ్డి లు, యూ టీ ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ శేఖర్ రెడ్డి, మండల అధ్యక్ష కార్యదర్శులు ఎన్ రవీందర్ రెడ్డి, నరేష్ పాల్గొని సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష అభియాన్ అధ్యక్షులు దండు శంకర్ కార్యదర్శి భాజ మురళి సభ్యులు ఈ నరసింహ, డి కృష్ణ, ఏ నాగమణి, ఆస్మా బేగం, పి పుణ్యవతి, ఎం పద్మ, ఎన్ రేణుకాదేవి, అప్సర్ ఉన్నిసా బేగం, జానకమ్మ పాల్గొన్నారు.

## నారికెళ్ళ పడిపూజ



**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** మండలంలోని చెరువుగట్టు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గడుసు శశిధర్ రెడ్డి 18 వ నారికేల్ల పడి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం హాజరైనారు. ఆదివారం రాత్రి చెరువుగట్టు గ్రామంలో గురుస్వామి శశిధర్ రెడ్డి స్వామి యొక్క 18 వ పడి నారికెళ్ళ పూజ కార్యక్రమం అయ్యప్ప స్వాములు భక్తితో స్వామివారికి అభిషేకాలు చేశారు.

## ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండలంలోని నీర్నెముల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు నోముల లింగయ్య కూతురు నోముల అనూష వివాహానికి పీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య రూ.50వేల ఆర్థిక సహాయానిన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎండి.జమీరొద్దిన్ ద్వారా అనూష కుటుంబసభ్యులకు అందచేశారు.



# పెండింగ్ పనుల పూర్తిపై దృష్టి



**ప్రజాపక్షం/ నల్లగొండ :** మంజూరై పురోగతిలో ఉన్న పనులు ,అలాగే పెండింగ్ లో ఉన్న పనుల పూర్తి పై జిల్లా అధికారులు దృష్టి సారించారని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.సోమవారం ఆమె ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.ఫిర్యాదుల స్వీకరణ అనంతరం ఆమె వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్షించారు.ప్రత్యేక అధికారులు మండలాలను సందర్శించినప్పుడు ఆయా పాఠశాలలు,హాస్పిటల్లు, ఇతర ప్రభుత్వ సంస్థలలో ఏర్పాటు చేయాల్సిన మౌలిక వసతులు, తీసుకోవాల్సిన చర్యలు ఏమైనా గుర్తించినట్లయితే అన్నింటిని క్రోడీకరించి నివేదిక సమర్పించాలని చెప్పారు.ప్రభుత్వం ద్వారా ఆయా శాఖల ద్వారా పనులు మంజూరై మొదలుపెట్టి మధ్యలో ఆగిపోయినవి, అలాగే ఇంకా మొదలు పెట్టని, పెండింగ్ లో ఉన్న వాటిపై దృష్టి సారించాల్సిందిగా ఆదేశించారు.సిఎం కప్ పోటీలను గ్రామ,మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. కలుషిత ఆహారం,అపరిశుభ్రత వంటి కారణాల వల్ల పాఠశాల విద్యార్థులు అస్వస్థతకు గురి కాకుండా అనారోగ్యం పాలు కాకుండా మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలని, ఈ అంశంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్ మాట్లాడుతూ సమగ్ర సర్వే డేటా ఎంట్రీ లో ఎక్కడైనా తప్పులు గుర్తించినస్తీతే వెంటనే సవరించాలని అన్నారు .ఈ నెల 7 న రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా సందర్శనను విజయవంతం చేసినందుకు కలెక్టర్ జిల్లా అధికారులను అభినందించారు.ఇదేవిధంగా భవిష్యత్తులో కూడా పని చేయాలని అన్నారు.స్పెషల్ కలెక్టర్ నటరాజ్, డిఆర్ఓ అమరేందర్, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

# బిసిబంధును కాంగ్రెస్ పునరుద్ధరించాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** బిసిబంధు పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పునరుద్ధరించి దారిద్ర్యరేఖకు దిగువన జీవిస్తున్న బీసీ కుటుంబాలకు, ఎంబీసీ కుటుంబాలను గుర్తించి ఒక్కో కుటుంబానికి రూ.10లక్షల ఆర్థిక సహాయాన్ని అందించాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు అన్నారు. సోమవారం పట్టణంలోని బీసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వం పచ్చి బీసీ వ్యతిరేకంగా వ్యవహరించిందని, బీసీ విద్యార్థులకు కనీసం ఫీజు రియంబర్స్‌మెంట్ కూడా విడుదల చేయకుండా అటు కాలేజీ యాజమాన్యాన్ని ఇటు విద్యార్థులను వారి తల్లి దండ్రులకు నానాయాతనలకు గురి చేశారని, అలాగే నిరుద్యోగ బీసీ యువతకు స్వయం ఉపాది అవకాశాలు కల్పిస్తామని రాష్ట్ర వ్యాప్తంగా ఐదు లక్షల మంది యువకులను ఇంటర్వ్యూ చేసి ఏ ఒక్కరికి కూడా రుణ సౌకర్యం కల్పించలేదని, బీసీ కులగణన చేపట్టేందుకు అసెంబ్లీలో తీర్మాణం చేయాలని పలుమార్లు కోరినప్పటికీ పెడచెవిన పెట్టారని అన్నారు. కనీసం ఈ ప్రభుత్వమైనా బీసీల బాగోగులు పట్టించుకోవాలని ఆయన కోరారు. ఎన్నికల్లో హామి ఇచ్చిన మేరకు రాష్ట్రంలో కులగణన చేపట్టడం హర్షణీయమని, ఆ సర్వేలో వచ్చిన రిపోర్ట్‌ను ఆధారంగా చేసుకోని నిరుపేద బీసీ కుటుంబాలకు రూ.10లక్షల ఆర్థిక సహాయం అందించాలని కోరారు.

# మూలన పడిన సమాచార హక్కు బోర్డులు



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పౌర సేవల్లో పారదర్శకత కోసం రూపొందించిన సమాచార హక్కు చట్టం మిర్యాలగూడలో అమలుకు నోచుకోవడం లేదు. ప్రభుత్వ కార్యాలయాల్లో పౌర సేవలతోపాటు సమాచార కార్యదర్శి పేరు, సెల్ నెంబర్ ఖచ్చితంగా ప్రదర్శించాల్సి ఉన్నప్పటికీ పలు ప్రభుత్వ శాఖల్లో అమలు కావడం లేదు. ఏకంగా మిర్యాలగూడ మున్సిపల్ కార్యాలయంలో పౌర సేవల చార్ట్‌తోపాటు సమాచార హక్కు చట్టం బోర్డు ఓ మూలన పడి ఉండడమే ఇందుకు నిదర్శనం. ఒక్క మున్సిపల్ కార్యాలయంలోనే కాకుండా ఆర్అండ్‌బి, తహసీల్దార్, ఎంపీడీవో, ఉపాదిహామి, కార్మిక శాఖ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం2005 బోర్డులు ప్రజలకు కనపడడం లేదు. దీంతో సమాచారం కోసం వచ్చే ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సమాచారం హక్కు చట్టం బోర్డులు ఏర్పాటు చేయకపోవడం పట్ల సమాచార హక్కు వికాస సమితి మండల అధ్యక్షుడు ఎం.ఎ.కలీం, పట్టణ అధ్యక్షుడు షేక్ సల్మాన్‌లు అభ్యంతరం వ్యక్తం చేశారు. తక్షణమే అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం బోర్డులు ప్రదర్శించాలని, సంబంధిత అధికారి, సెల్ నెంబర్లు ఖచ్చితంగా ప్రదర్శించాలన్నారు.

## కాంగ్రెస్ పథకాలు దేశానికే ఆదర్శం



**ప్రజాపక్షం/డిండి:** దేశంలో ఎక్కడా లేని విధంగా దేశానికే ఆదర్శంగా తెలంగాణాలో కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని డిండి మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్‌రావు అన్నారు. సోమవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ రాష్ట్రంలో రైతు సంక్షేమం కోసం రైతు రుణమాఫీ, రైతు భరోసా అమలు చేస్తూ పండిన ప్రతి గింజ ధాన్యంను కొనుగోలు చేస్తూ సన్న రకాలకు రూ. 500 బోనస్‌తో పాటు రైతులకు అనేక సౌకర్యాలు కల్పిస్తుందని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం సంబంధించి 24 గంటల్లోపే రైతుల ఖాతాల్లో డబ్బులు జమచేయడం జరుగుతుందన్నారు.

## సమ్మె నోటీసు



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** తమ ఉద్యోగాలను క్రమబద్ధికరించాలని కోరుతూ సోమవారం కేజిబివి, ఎంఆర్‌సి, ఐఈఆర్‌సి సిబ్బంది మండల విద్యాధికారి రమావత్ నాగేశ్వర్‌రావుకు సమ్మె నోటీసు ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని కోరారు. ఈకార్యక్రమంలో కేజిబివి సిబ్బంది సుందరి, సుజిత, నస్రిన్, స్వప్న, ఎంఆర్‌సి సిబ్బంది శ్రీనివాస్, త్రివేణి, కాంప్లెక్స్ సిబ్బంది మారం శివశంకర్, జమీర్, సిబ్బంది పాల్గొన్నారు.

## స్వాములకు అన్నప్రసాద వితరణ



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** మండల కేంద్రానికి చెందిన గాజుల ప్రసాద్ కవిత దంపతులు సోమవారం అయ్యప్ప స్వాములకు శ్రీ సీతారాచంద్రమౌళీశ్వర అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్నప్రసాద వితరణ చేశారు. అనంతరం అయ్యప్ప స్వాములు ఆ పుణ్య దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో గురుస్వామి చిట్టెడి ప్రభాకర్‌రెడ్డిస్వామి, వేమన్‌రెడ్డి స్వామి, కట్ట వెంకట్‌రెడ్డిస్వామి, సత్తయ్యస్వామి, తోటపల్లి కృష్ణ స్వామి, వెంకటేశ్వర్లు స్వామి, మధుస్వామి పాల్గొన్నారు.

## వెంకటనారాయణ మృతి బాధాకరం



**ప్రజపక్షం/చింతపల్లి :** మండల పరిధిలోని గొడకొండ్ల వెంకటేశ్వర నగర్ గ్రామానికి చెందిన రాచమల్ల వెంకటనారాయణ మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. సోమవారం వెంకటనారాయణ మృతదేహానికి రవీంద్రకుమార్ పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. రవీంద్రకుమార్ వెంట మాజీ సర్పంచ్ కొండూరి శ్రీదేవిశ్రీనివాస్, గ్యార పోచయ్య, జగన్ ఉన్నారు.



## రామచంద్రారెడ్డి వర్ధంతి

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** ప్రపంచ ప్రథమ భూదాత వెదిరె రామచంద్రారెడ్డి వర్ధంతి సందర్భంగా వినోబా సేవా సంఘం ఆధ్వర్యంలో సోమవారం పట్టణ కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డ్ కౌన్సిలర్ మోటె రజిత రాజు, వినోబా సేవా సంఘం ఉపాధ్యక్షుడు కొయ్యడ నర సింహ, ప్రధాన కార్యదర్శి వేషాల మురళి, భారత భాస్కర్, ఎన్నం వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హరిశంకర్ గౌడ్ పెళ్లిరోజు వేడుకలు

**ప్రజాపక్షం/మోటకొండూర్:** బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సూదగాని ఫౌండేషన్ చైర్మన్ సూదగాని హరి శంకర్ గౌడ్ 25వ పెళ్లి రోజు వేడుకలు కేరళ, తిరువనంతపురంలోని శ్రీ అనంతపద్మనాభ స్వామి సన్నిధిలో 25వ వివాహ వార్షికోత్సవం కుటుంబ సమేతంగా దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు.

## ఆర్థిక సాయం రూ.5000



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** మండల కేంద్రానికి చెందిన చేపూరు వెంకటేశ్వర్లు (టైలర్) గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు విషయం తెలుసుకున్న కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి ఫౌండేషన్ తరపున మృతుని కుటుంబానికి రూ.5000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి, పట్టణ అధ్యక్షులు కోరే వెంకన్న, మహిళా అధ్యక్షురాలు సోలిపురం అరుణ, జిల్లా రైతుబంధు సమితి మాజీ సభ్యులు బీసు ధనలక్ష్మి పాల్గొన్నారు.

## చేపూరి కుటుంబానికి సాయం



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** మండల కేంద్రానికి చెందిన చేపూరి వెంకటేశ్వర్లు గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడంతో స్థానిక శివాలయం కాలనీ వాసులు మృతుడు చేపూరి వెంకటేశ్వర్లు మృతదేహానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు రూ.7500 నగదు ఆర్థిక సాయం అందచేశారు. నంగునూరి రమేష్, చెరుకు మల్లేష్, యాస గోవర్ధన్ రెడ్డి, మక్తాల అనిల్ చంద్రకాంత్, పైళ్ల సత్తి రెడ్డి, మద్దెల మల్లేశం, శివ అందజేశారు.

## ఆర్థిక సహాయం అందజేత

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** మండల కేంద్రానికి చెందిన దోసల్ల సత్యనారాయణ తెల్లవారు జామున మరణించగా నిరుపేద విషయాన్ని తెలుసుకున్న స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి రూ.5000, బిఆర్ఎస్ నాయకులు రూ.5000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపూరి సతీష్, కొండ్రెడ్డి నరసింహ, ఉప్పల నాగరాజు, గునిగంటి రాజు, తెలంగాణ బిక్షం పాల్గొన్నారు.



# మాజీ ఎమ్మెల్యే ఆరోపణల్లో వాస్తవాలు లేవు

**ప్రజాపక్షం/ హాలియా:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సాగర్ నియోజకవర్గం అభివృద్ధి జరగలేదు అని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ చేసిన ఆరోపణల్లో వాస్తవాలు లేవని జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గౌని రాజా రమేష్ అన్నారు. సోమవారం హాలియాలోనే యువజన కాంగ్రెస్ కార్యాలయం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. పదేళ్ల టిఆర్ఎస్ పార్టీ లో రాష్ట్రం విచ్ఛిన్నమైందని ఆరోపించారు. నాగార్జునసాగర్ అభివృద్ధిని గాలికి వదిలేసిన మీరు ప్రస్తుత ఎమ్మెల్యే పై చేసిన అసత్య ఆరోపణలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. మున్సిపాలిటీలు చేసిన మని గొప్పది చెప్పుకునే మీరు మున్సిపాలిటీలుగా మారిన అనుముల, ఇబ్రహీంపేట, ఈశ్వర్ నగర్ ఏమాత్రం అభివృద్ధి నేర్చుకున్నాయో చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభివృద్ధి చేయలేదని సవాలు విసిరిన నేరు దానికి ఎమ్మెల్యే అవసరం లేదని మా యవజన కాంగ్రెస్ నాయకులు చాలు అని మీ సవాళ్లను ఎదుర్కొనేందుకు ఎక్కడికైనా వస్తామని ప్రతి సవాల్



విసిరారు. మీరు అధికారంలో ఉన్నన్ని రోజులు నియోజకవర్గంలో ఎవరెవరు ఎక్కడ ఎంత అవినీతికి పాల్పడ్డారో ప్రజలకు తెలుసని ఆరోపించారు. అభివృద్ధిని పట్టించుకోని మీరు అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే పై తప్పుడు ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పోలీసులకు ప్రజలు సహకరించాలి

**ప్రజాపక్షం/మోటకొండూర్:** శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులకు ప్రజలు సహకరించాలని, ప్రజలకు సేవ చేయడానికి పోలీసులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని ఆర్ఎఎఫ్ ఎడిసిపి వినోద్ గోపి అన్నారు. ఆయన సోమవారం డిసిపి రాజేష్ చంద్ర, ఎసిపి రమేష్, సిఐ కొండల్ రావుల ఆదేశాలతో మోటకొండూరు మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ నుండి గ్రామ పంచాయతీ వరకు సిఆర్పి ఎఫ్ మరియు రాపిడ్ ఆక్షన్ ఫోర్స్‌తో కవాతు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఎలాంటి గొడవలు జరిగిన తమకు 100 నెంబర్‌కు పోన్ చేసి సమాచారం అందించాలని, మత పరమైన గోడవలు జరుగకుండా ప్రజలు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రెండ్లీ పోలీసింగ్ పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కళాజాత ఈ నెల 4 నుండి 10 వరకు యాదాద్రి భువనగిరి



జిల్లాలో పర్యటించి ప్రజలను చైతన్యం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎఎఫ్ ఇన్స్పెక్టర్లు పిఎస్ పూజారి, బి.రాజు, సబ్ ఇన్స్పెక్టర్లు నరసింహులు, చందు, మోటకొండూర్ ఎస్ఐ పాండు, ఎఎస్ఐ లింగం గౌడ్, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్, యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ సహయ కార్యదర్శి బోలగని సత్యనారాయణ, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యూనిటీ ఫార్మసీ కళాశాలలో కౌశల్ వికాస్ యోజన 4.0 ట్రైనింగ్




**ప్రజాపక్షం/భువనగిరి:** భువనగిరిలోని యూనిటీ ఫార్మసీ కళాశాలలో స్కిల్ ఇండియా డెవలప్మెంట్ కార్పొరేషన్, లైఫ్ సైన్సెస్ సెక్టార్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన 4.0 ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అశ్విన్ కుమార్ మాట్లాడుతూ రిజిస్టర్ ఫార్మసిస్టులు నైపుణ్యాన్ని కలిగి ఉండాలన్నారు. రోగులతో వారి యొక్క ఔషధ అవసరాల గురించి, వారి యొక్క ఆరోగ్య పరిరక్షణలో పాలుపంచుకోవాలని చెప్పినారు. ఈ శిక్షణ కార్యక్రమం నాలుగు రోజులుగా పాటు నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. ఇందులో రిజిస్టర్డ్ ఫార్మసిస్టుల కోసం ఉచిత ఉన్నత నైపుణ్య శిక్షణ ధృవీకరణ కార్యక్రమం ట్రైనింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. సోమవారం 30 మంది రిజిస్టర్డ్ ఫార్మసిస్టులచే ఈ ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి డ్రగ్ ఇన్స్పెక్టర్ అశ్విన్ కుమార్, కళాశాల చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, డైరెక్టర్ గోవర్ధన్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అంపటి శ్రీనివాస్, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సరిత, ఏవో సునీత, అధ్యాపకులు పాల్గొన్నారు.

# సౌత్ జోన్ పోటీలకు ఎంపికైన ఎస్ఎల్ఎన్ఎస్ విద్యార్థులు

**ప్రజాపక్షం/భువనగిరి :** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో ఆదివారం జరిగిన ఇంటర్ కాలేజ్ వాలీబాల్ సెలక్షన్స్‌లో స్థానిక శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళాశాల విద్యార్థులు సౌత్ జోన్ వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారు. కేరళ రాష్ట్రంలో జరుగు సౌత్ జోన్ వాలీబాల్ పోటీలకు కళాశాలకు చెందిన ఎం.సాయి తేజ, టి.మహేష్, మచ్చగిరి విద్యార్థులు ఎంపికయ్యారు. కళాశాల కార్యదర్శి డాక్టర్ టిఎన్ వంశ తిలక్ తమ చరవాణి సందేశంతో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఎంపిక అయిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.శ్రీనివాస్,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ గంజి రమేష్ శిక్షణ అందించిన వ్యాయామ అధ్యాపకుడు బి.పాండురంగంకు శుభాకాంక్షలు తెలిపారు.



విద్యార్థులను కే.కిష్టయ్య, పి.బాల్ రెడ్డి, స్నేహలత, సుధ, డాక్టర్ బి.జగన్నాథ్, శివ ప్రసాద్, సిద్ది రాములు, సత్యనారాయణ, బాలరాజు, శశి కిరణ్, యాదగిరి, పవన్ కుమార్, శివ నాగేందర్ ప్రశంసించారు.




## ఎస్ఎస్ఏ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

**ప్రజాపక్షం/ హాలియా:** సంవత్సరాల తరబడి ఎస్ఎస్ఏలో పని చేస్తూ ఉద్యోగ భద్రత లేకుండా ఉన్న వారందరినీ రెగ్యులర్ చేసి వారి ఉద్యోగానికి భరోసా కల్పించాలని పిఆర్టియు మండల అధ్యక్షుడు మంచి కంటి మధు డిమాండ్ చేశారు. సర్వ శిక్ష అభియాన్ లో పనిచేస్తున్న ఉద్యోగులు చేపట్టిన నిరవధిక దీక్షకు వారు సోమవారం మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా మంచి కంటి మధు మాట్లాడుతూ ఉద్యోగ భద్రత లేకుండా, చాలీచాలని వేతనాలతో నేలతరబడి ఉద్యోగాలు చేస్తున్న వీరిని రెగ్యులర్ చేయాలని కోరారు. ఎస్ ఎస్ ఏ లో పనిచేస్తున్న ఒప్పంద ఉద్యోగులకు తమ వంతు మద్దతు ఉంటుందని వారి న్యాయమైన కోరికలు తీర్చేవరకు వారికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్ను వెంకట్ రెడ్డి, కొల్లు శ్రీనివాస్, ప్రకాష్, సుబ్బారావు, నోవా, పాంపాటి అరవింద్, వేమారెడ్డి, వెంకటరమణారెడ్డి, దాస వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

**ప్రజాపక్షం/చిట్యాల:** ప్రభుత్వం ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించి, వారి పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలని సిఐటియు జిల్లా



కమిటి సభ్యులు జిట్ట నగేష్ డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటి కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా వర్కర్లతో కలిసి వైద్యాధికారులు వెంకటేశ్వర్లు, సత్యనరేష్ లకు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండున్నర సంవత్సరాలుగా ఆశావర్కర్లకు పల్స్ పోలియో, ఎలిసిడిసి సర్వే వంటి బిల్లుల బకాయిలు ఇవ్వకపోవడం విచారకరమని అన్నారు. పాత బిల్లుల ఇవ్వకుండా లెప్రసీ సర్వే చేయాలని వారిపై ప్రభుత్వం వత్తిడి చేయడం సరికాదని అన్నారు. ఆశా వర్కర్లకు నెలకు రూ. 18వేలు వేతనం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జయమ్మ, పోశబోయిన సైదమ్మ, పుష్పలత, భాగ్యమ్మ, లక్ష్మి, రేణుక, నీరజ, జయ, పద్మలత పాల్గొన్నారు.

## ల్యాబ్ పరికరాలు అందజేత

**ప్రజాపక్షం/చిట్యాల:** నల్లగొండ జిల్లా చిట్యాల మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు దివీస్ ల్యాబొరేటరీస్



వారు సోమవారం రోజున ల్యాబ్ పరికరాలను అందజేశారు. చిట్యాలతో పాటు మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలలకు రూ. 17,176,670 విలువ చేసే పరికరాలను మండల విద్యాధికారి పి సైదానాయక్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సైదానాయక్ మాట్లాడుతూ సైన్స్ పరికరాలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగ పడతాయన్నారు. స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవి, పరిశ్రమ ప్రతినిధులు ఎస్ సాయికృష్ణ, గోపి పాల్గొన్నారు.

## అనుమానాస్పద మృతి, కేసు నమోదు

**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండలం ఏదుళ్లగూడెం గ్రామ స్టేజి వద్ద మృతదేహం పడి ఉందన్న సమాచారం మేరకు ఘటన స్థలానికి వలిగొండ ఎస్సై యుగంధర్ గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు చేరుకుని దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మృతి చెందిన వ్యక్తి సందెల శివయ్యగా గుర్తించారు. మృతుడి భార్య సందెల శారద తన భర్త సందెల శివయ్య ఇంటి నుంచి వలిగొండ మండలం వేములకొండ గ్రామానికి ఆటో కిరాయికి వెళ్లినట్లు సోమవారం ఉదయం 8.00 గంటలకు వలిగొండ మండలం ఏదుళ్లగూడెం గ్రామ స్టేజీ దాటిన తర్వాత రోడ్డు పక్కన చనిపోయి ఉన్నట్లు ఆమెకు సమాచారం అందిందని ఫిర్యాదులో పేర్కొంది. ఈ మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వలిగొండ ఎస్సై యుగంధర్ గౌడ్ తెలిపారు.



## ఇందిరమ్మ దరఖాస్తులపై విచారణ

**ప్రజాపక్షం/మునగాల:** మండల కేంద్రంతో పాటు మండలంలోని మాధవరం గ్రామంలో ప్రజాపాలనలో ఇందీరమ్మ ఇండ్ల కోసం వచ్చిన దరఖాస్తులను సోమవారం ఆర్‌డిఓ సూర్యనారాయణ పరిశీలించారు. లబ్ధిదారులను గుర్తించేందుకు మొబైల్ ద్వారా విచారణ ప్రక్రియను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆంజనేయులు, ఎంపిడిఓ రమేష్ దీన్ దయాల్, పంచాయతీ కార్యదర్శులు చంద్రశేఖర్, అఖిత, గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## ప్రజలే బుద్ధి చెబుతారు

**ప్రజాపక్షం/తుంగతుర్తి:** తన పదవీని కాపాడుకునేందుకు తెలంగాణ తల్లిని మార్చిన చరిత్రహీనుడు సిఎం రేవంత్ రెడ్డి అని మాజీ ఎంపిపి గుండగాని కవితరాములు గౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. రేవంత్ రెడ్డి ఆవిష్కరించిన బొమ్మ తెలంగాణ తల్లిది కాదని సోనియా గాంధీ బొమ్మలా ఉందని ఆరోపించారు. నాడు సోనియాగాంధీని బలిదేవత అన్న అన్ని తిట్టిన సిఎం నేడు ఆమె ప్రసన్నం కోసం తెలంగాణ తల్లి విగ్రహం మార్పు చేశారనిరన్నారు. కాంగ్రెస్ పాలకులు అవలంభిస్తున్న తీరును ప్రజలు గమనిస్తున్నారని రానున్న రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు.

## కులం పేరుతో బెదిరిస్తే సహించేది లేదు

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** కులం పేరు చెబుతూ బెదిరింపులకు పాల్పడితే సహించేది లేదని మాలమహానాడు యువజన సంఘం నాయకుడు ప్రమోద్ అన్నారు. సోమవారం మాలమహానాడు యువజన నాయకుల సమావేశం జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రమోద్ మాట్లాడుతూ కొంతమంది కులం పేరుతోడబ్బులు వసూల్ చేస్తున్నారని,డబ్బులు ఇవ్వని ఉద్యోగులపై బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. నూకతొట్టి పవన్,లచ్చిమల్ల హరీష్,లచ్చిమల్ల రాకేష్,వేణు,గోపి,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులలో సృజనాత్మకత వెలికి తీయాలి

**ప్రజా పక్షం/ (నల్లగొండ)నకిరేకల్:** విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మ కథను వెలికితీయడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని నకిరేకల్ మండల విద్యాధికారి మేక నాగయ్య అన్నారు. సోమవారం తాటికల్లు ఉన్నత పాఠశాలలో జరిగిన చీమ ఉడత కథలు పుస్తక ఆవిష్కరణ సభలో ఆయన పుస్తకాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ ఆరవ తరగతి స్థాయి విద్యార్థులు చీమ ఉడత అనే రెండు పాత్రలతో విభిన్న కోణాలలో ఇరవై కథలను రాయడం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా కథలు రాసిన ఆరవ తరగతి పిల్లలను పుస్తక సంపాదకుడు సాగర్ల సత్తయ్యను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పండుగ తిరుమలయ్య, మోసంగి హరీష్ చంద్ర, మార్త రాములు, నర్రా వెంకటరెడ్డి, లొట్లపల్లి కోటయ్య, పద్మ తదితరులు పాల్గొన్నారు.



## సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

**ప్రజాపక్షం/ మర్రిగూడ:** సమగ్ర శిక్ష ఉద్యోగులను ప్రభుత్వం వెంటనే క్రమబద్ధీకరణ చేసి మాకు న్యాయం చేయాలని ఎస్ఎస్ఎ మండల అధ్యక్షులు సైదులు, ప్రధాన కార్యదర్శి జ్యోతి లు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక మండల వనరుల కేంద్రం ముందు విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు మూడవరోజు నిరసన దీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని లేనిపక్షంలో 10వ తేదీ నుండి నిరవధిక సమ్మెకు వెళ్తామని తెలియజేశారు. ప్రతి ఉద్యోగికి 10 లక్షలు ఆరోగ్య బీమా, మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన 180 రోజుల ప్రసూతి సెలవులు, మరణించిన ఉద్యోగులకు 15 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలన్నారు.61ఏండ్లు నిండిన వారికి 20 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని, ప్రభుత్వ ,విద్యాశాఖ నియామకాల్లో వెయిటేజ్ కల్పించాలని పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లకు 12 నెలల వేతనం పాటు రెగులర్ అయ్యే వరకు మినిమమ్ టైం స్కేల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిరసన దీక్షకు మద్దతుగా ఉపాధ్యాయ సంఘం నాయకులు పిఆర్‌టియు మండల అధ్యక్షులు పాల్వాయి వెంకట్ రెడ్డి , జనరల్ సెక్రటరీ మాస బాలరాజు,ఎస్,ఎస్‌టి జిల్లా ప్రధాన కార్యదర్శి లచ్చిరాం నాయక్, యుటిఎఫ్ సంఘ అధ్యక్షులు శ్రీనివాసరావు,ప్రధాన కార్యదర్శి కృష్ణయ్య,టిపియుఎస్ అధ్యక్షులు రమణ, ప్రధాన కార్యదర్శి శ్రీశైలం , నాగేంద్రమ్మ,రమావత్ విటల్, రమేష్ పాల్గొన్నారు.

## నేటి నుండి భగవద్గీత వారోత్సవాలు




**ప్రజాపక్షం/సూర్యాపేట:** భగవద్గీత జయంతిని పురస్కరించుకొని దేవాలయాలుధార్మిక సంస్థల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నేటి నుండి ఈనెల 15వ తేదీ వరకు భగవద్గీత వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఐక్యవేదిక కన్వీనర్ ఎన్‌సి వేణుగోపాలచార్యులు, కోకన్వీనర్లు నాగవెల్లి ప్రభాకర్, పర్వతం శ్రీధర్ కుమార్‌లు తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ నేటి నుండి పట్టణంలోని అన్ని దేవాలయాల్లో సామూహిక భగవద్గీత పారాయణ కార్యక్రమం నిర్వహించాలని కోరారు. ఈనెల 15న రవి మహాల్‌లో నిర్వహించే వెయ్యి మంది భక్తులచే సామూహిక భగద్గీత పారాయణం, సహస్రగళ గీతార్చన కార్యక్రమానికి శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ జీయర్ స్వామి హాజరు కానున్నట్లు తెలిపారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో వికాస తరంగిణి, ఆండాళ్ గోష్టి భక్తులు, ఐక్యవేదిక ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రతిపక్షాల అసత్య ఆరోపణలను తిప్పి కొట్టాలి



**ప్రజా పక్షం/ నల్లగొండ టౌన్:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నల్లగొండలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోట్లాది రూపాయలతో ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాడని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు. సోమవారం పట్టణంలోని మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఎఐసిసి అగ్ర నాయకురాలు సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో కోట్లాది రూపాయలతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న ప్రతిపక్ష పార్టీల నేతలు కళ్ళుండి చూడలేకపోతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ బొడ్డుపల్లి లక్ష్మి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్,వంగూరి లక్ష్మయ్య, పాశం సంపత్ రెడ్డి, జూలకంటి శ్రీనివాస్, రాజేందర్ రెడ్డి, కత్తుల కోటి, ఏఏ ఖాన్, జూలకంటి సైదిరెడ్డి,దుబ్బ రూపా, నాగమణి రెడ్డి, సూరెడ్డి సరస్వతి,జూలకంటి ధనలక్ష్మి, నాంపల్లి భాగ్య తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్ రద్దు సమస్య పరిష్కరిస్తా : కొలిపాక

**.ప్రజాపక్షం /నల్లగొండ టౌన్:** సిపిఎస్ రద్దుతో పాటు ఉపాధ్యాయుల, లెక్చరర్ల సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండాగా పెద్దల సభలో తన వాణిని వినిపిస్తానని టిఎస్‌సిపిఎస్‌ఈయూ ఎమ్మెల్సీ అభ్యర్థి రిటైర్డ్ ప్రొఫసర్ డాక్టర్ కొలిపాక వెంకటస్వామి తెలిపారు. ఎన్నికల సన్నాహాల్లో భాగంగా ఆయన సోమవారం సిపిఎస్ జిల్లా నేతలతో ప్రత్యేకంగా సమావేశమై ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మంవరంగల్‌నల్గొండ జిల్లాల ఉపాధ్యాయులు, లెక్చరర్లు తన గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సామాజిక నేపథ్యం,ఉద్యమ అనుభవం తనను గెలిపిస్తాయన్నారు. తాను గత దశాబ్ద కాలంగా సీపీఎస్ ఉద్యమంలో పాల్గొంటున్నానని.తెలంగాణ సాధన పోరాటంలో కూడా తన వంతు కృషి చేశా మన్నారు.క్షేత్ర స్థాయిలో ఉపాధ్యాయులు, లెక్చరర్ల సమస్యలపై ఉన్నత స్థాయిలో అవగాహన కల్పించేందుకు ఈ పోటీలో కీలకాంశాలుగా మారనున్నాయని, ఉద్యమ చరిత్ర కలిగిన టీఎస్‌సీపీఎస్‌ఈయూ అభ్యర్థి అయినా తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌సీపీఎస్‌ఈయూ జిల్లా అధ్యక్షుడు ఏకుల యాకోబు,జిల్లా ప్రధాన కార్యదర్శి అందుగుల. విజయ్, జిల్లా కోశాధికారి కానుగుల నందకుమార్, రాష్ట్ర అధికారులు సురేందర్ సింగ్ ఠాగూర్, కొండ కింది శ్రీనివాస్ రెడ్డి, పంకజ్ రెడ్డి, రాష్ట్ర అధికారులు వరంగల్ వాసి జీవన్ కుమార్ పాల్గొన్నారు.




## 'సదరం' క్యాంపు తేదీలు ఖరారు

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్:** ఈనెల 11, 17, 21 తేదీల్లో నిర్వహించే సదరం క్యాంపులను దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని డిఆర్‌డిఎ పిడి వివి అప్పారావు సోమవారం ఒక ప్రకటనలో కోరారు. సదరం సర్టిఫికెట్ కలిగి ఉండి గడువు ముగిసిన వారు సదరం రెన్యువల్ కోసం మీసేవా కేంద్రంలో ఆధార్ కార్డు, గడువు ముగిసిన సదరం సర్టిఫికెట్‌తో స్లాట్ బుక్ చేసుకోవాలని తెలిపారు. కొత్త సదరం సర్టిఫికెట్ కోసం ఆధార్ కార్డు, పాస్ ఫోటోతో స్లాట్ బుక్ చేసుకోవాలని తెలిపారు. తమకు కెటాయించిన తేదీల్లో జిల్లా జనరల్ ఆసుపత్రిలో నిర్వహించే క్యాంపుకు హాజరు కోవాలన్నారు. స్లాట్ బుక్కింగ్ కోసం రూ. 35కంటే అధికంగా మీసేవా కేంద్రం నిర్వహకులు వసూళ్లు చేస్తే వివరాలను తమకు తెలపాలని కోరారు. పూర్తి వివరాల కోసం 9966202181ను సంప్రదించాలన్నారు.

## టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థులు సత్తా




**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** హుజూర్‌నగర్ మండల స్థాయి బయోసైన్స్ టాలెంట్ టెస్ట్‌లో స్థానిక బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. ఇటీవలె జరిగిన మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్‌లోనూ ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు మొదటి బహుమతి,తెలుగుమీడియం విద్యార్థులు రెండవ బహుమతులను గెలుచుకున్నారు. ఈ సందర్భంగా గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. బయోసైన్స్ స్కూల్ అసిస్టెంట్ అభిలాష, గ్రేస్‌మేరీలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయప్రద అభినందించారు. బయోసైన్స్ మోదటి బహుమతి గెలుచుకున్న విద్యార్థులు ఈనెలలో జిల్లా స్థాయిలో జరిగే టాలెంట్ టెస్ట్‌లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మౌనిక, త్రిష,అఖిల,మానస, ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## మాలమహానాడు మండల అధ్యక్షుడిగా రాజా



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** మాల మహానాడు హుజూర్‌నగర్ మండల అధ్యక్షునిగా కామల్ల రాజాను నియమించడం జరిగింది. శుక్రవారం హుజూర్‌నగర్ నియోజకవర్గ ఎస్‌సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి మాలమహానాడు కన్వీనర్ దగ్గుపాటి బాబూరావు ఆధ్వర్యంలో స్థానిక టౌన్‌హాల్లో జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశం లో కామల్ల రాజాను నియమించడం జరిగింది. ఈ సందర్భంగా డా.బిఆర్ అంబేద్కర్,పీవీ రావు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గొట్టెముక్కల రాములు,కోలపూడి దయాకర్,బొల్లెద్దు అరుణ్,దాసరి పున్నయ్య,కుడితొట్టి ఇర్మియా,కోలపూడి కళ్యాణ్,మీసాల స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎంకె ఫ్యాక్టరీ పనులు ఆపకపోతే ముట్టడిస్తాం

**ప్రజాపక్షం/ఆత్మకూర్(ఎస్):** మోతె మండలం రావిపహాడ్ గ్రామ సమీపంలో నిర్మిస్తున్న ఎన్ఎంకె ఇథనాల్ ఫ్యాక్టరీ పనులు ఆపకపోతే ప్రజలు, రైతులతో కలిసి ఫ్యాక్టరీని ముట్టడిస్తామని పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని శెట్టిగూడెం గ్రామంలో ఈనెల 11న సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ పార్టీ ఆధ్వర్యంలో ఫ్యాక్టరీ అనుమతులు రద్దు చేయాలని నిర్వహించే సంతకాల సేకరణ, ప్రచార యాత్ర గోడపత్రికను ఆవిష్కరించి మాట్లాడారు. కంపెనీ నిర్మాణం జరిగితే పరిసర ప్రాంతాల భూముల్లో సారం తగ్గి బీడుభూములుగా మారే ప్రమాదం ఉందన్నారు. కాకి నారాయణరెడ్డి, మాజీ వైఎస్ ఎంపిపి వెంకట్ రెడ్డి, పానుగంటి మల్లారెడ్డి, శంకర్, శ్రీనివాస్ రెడ్డి, వీరయ్య, ఉపేందర్ రెడ్డి, పాపిరపెడ్డి, లింగారెడ్డి పాల్గొన్నారు.






## టాలెంట్ టెస్టులతో పోటీతత్వం

ప్రజాపక్షం/కోదాడ: టాలెంట్ టెస్టులతో విద్యార్థుల్లో పోటీతత్వం పెరుగుతుందని కోదాడ మండల విద్యాధికారి సలీం షరీఫ్ అన్నారు. సోమవారం కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లా బయోసైన్స్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి బయోసైన్స్ టెస్టులో మాట్లాడారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజు, అశోక్ గౌడ్, బయోసైన్స్ ఉపాధ్యాయులు హేమలత, రాణి, వెంకన్న, రామనర్సయ్య పాల్గొన్నారు.

## సమాన వేతనం ఇవ్వాలి



ప్రజాపక్షం/కోదాడ: సమైన పనికి సమానవ వేతనం ఇవ్వాలని టిఎస్‌యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పొందు రంగాచారి అన్నారు. సోమవారం పట్టణంలోని ఎంఆర్సి కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్ష నిర్వహిస్తున్న సర్వ శిక్ష అభియాన్ కాంట్రాక్టు ఉద్యోగులకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. కాంట్రాక్టు ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో యూటిఎఫ్ మండల అధ్యక్షులు మైసయ్య, ఉద్యోగులు శ్రీను, ప్రమీల, చారి, సైదులు, సీతారాం, సురేష్, సావిత్రి పాల్గొన్నారు.

## రిలే దీక్ష సంఘీభావం



ప్రజాపక్షం/చందంపేట: నల్గొండ జిల్లా చందంపేట మండలం మండల వనరుల కేంద్రం నేరేడుగొమ్ము నందు పాల్గొన్న ఎస్ఎస్ఏ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని సోమవారం యూటిఎఫ్, పిఆర్‌టియూ, టిపియూఎస్, మండల సంఘం నాయకులు, సంఘ సభ్యులు శ్రీనివాసులు, సైదులు, సురేందర్‌లు మధ్యాహ్న భోజన విరామ సమయంలో సంఘీభావం తెలిపారు. నేటి నుండి నిరాహార దీక్షల్లో పాల్గొంటున్నందున మండల విద్యాధికారి వంటేపాక రఘుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు.

## రాఘవేందర్‌కు సన్మానం

ప్రజాపక్షం/డిండి; నవంబర్ 14న వెలువడిన గ్రూప్ 4 ఫలితాల్లో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం సాధించిన తౌక్లాపూర్ గ్రామానికి చెందిన గాజుల వెంకట్రాములు కుమారుడు గాజుల రాఘవేందర్‌ను సోమవారం తౌక్లాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ పొన్నగంటి అలివేలు కృష్ణయ్య, ఎంపిపిఎస్ పాఠశాల హెచ్ఎం రాజేందర్‌రెడ్డి, జెడ్పిహెచ్ఎస్ హెచ్ఎం కృష్ణమూర్తిలు శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బాలరాజు, రాము, గ్రామ పెద్దలు జ్ఞానేశ్వర్, ప్రేమయ్య, వెంకట్రాములు, జైపాల్, వెంకటేష్, దశరథం, అంజయ్య పాల్గొన్నారు.



# కాంగ్రెస్ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం



ప్రజాపక్షం/దేవరకొండ: దేశంలో ఎక్కడా లేని విధంగా దేశానికే ఆదర్శంగా తెలంగాణలో కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని టిపిసిసి మీడియా అండ్ కమ్యూనికేషన్స్ జిల్లా కన్వీనర్ నర్ర బాలు అన్నారు. సోమవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ రాష్ట్రంలో రైతు సంక్షేమం కోసం రైతు రుణమాఫీ, రైతు భరోసా అమలు చేస్తూ పండిన ప్రతి గింజ ధాన్యంను కొనుగోలు చేస్తూ సన్న రకాలకు రూ. 500 బోనస్‌తో పాటు రైతులకు అనేక సౌకర్యాలు కల్పిస్తుందని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం సంబంధించి 24 గంటల్లోపే రైతుల ఖాతాల్లో డబ్బులు జమచేయడం జరుగుతుందన్నారు. పేదల కలల సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రవేశపెట్టి రూ. 5లక్షల రుణసదుపాయం కల్పిస్తూ ప్రతి ఒక్కరికి సొంతింటి కల సాకారం చేసేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, సబ్బండ వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులేస్తుందని అన్నారు.

## ఎంజియు వాలీబాల్ జట్టుకు ఎంపిక



ప్రజాపక్షం/నందికొండ: నందికొండ మున్సిపాలిటీ లోని స్థానిక మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల కళాశాల విద్యార్థి సాయి తేజ మహాత్మా గాంధీ యూనివర్సిటీ వాలీబాల్ జట్టుకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ మాధవి లత, పాఠశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని అప్పుడే వారు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసంతో చురుకుగా ఉంటారని అన్నారు. ఎంజియూ వాలీబాల్ పోటీలో మంచి ప్రతిభ కనబరిచి విజయంతో తిరిగి రావాలని వారు విద్యార్థికి అభినందనలు తెలిపారు.వారితోపాటు పాఠశాల ఉపాధ్యాయులు,కళాశాల అధ్యాపకులు విద్యార్థికి శుభాకాంక్షలు తెలిపారు.

## కెసిఆర్‌ను తెలంగాణ నుండి వేరు చేయలేరు



ప్రజాపక్షం/ నల్లగొండ: తెలంగాణ తల్లి విగ్రహాన్ని తెలంగాణ తల్లిగా కాకుండా కాంగ్రెస్ పార్టీ తల్లి గా రూపుదిద్దుకుందని ఇది పోరాడి తెచ్చుకున్న యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలను కించపరచడమేనని నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు.బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో కాంగ్రెస్ ప్రభుత్వం మార్పు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రతిష్ఠించడం పట్ల సోమవారం పట్టణంలోని కెటిఆర్ క్యాంప్ కార్యాలయంలో జరిగిన పార్టీ అత్యవసర సమావేశంలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఎన్.జి కాలేజ్ వద్ద ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి బిఆర్ఎస్ శ్రేణుల పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య,నిరంజన్ వలి,కటికం సత్తయ్య గౌడ్,రేగట్ల మల్లికార్జున్ రెడ్డి, మాలే శరణ్య రెడ్డి,అభిమన్యు శ్రీనివాస్,మారగోని గణేష్,కొండూరు సత్యనారాయణ, జమాల్ ఖాద్రి,సింగం రామ్మోహన్ నారబోయిన బిక్షం,పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్,దేప వెంకటరెడ్డి,మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం



ప్రజాపక్షం/దేవరకొండ: బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎంఎల్ఏ రమావత్ రవీంద్రకుమార్ పిలుపు మేరకు పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గాజుల ఆంజనేయులు మాట్లాడుతూ తెలంగాణ తల్లి రూపురేఖల్ని మార్చి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆవిష్కరించడం దురదృష్టకరం అని అన్నారు.కేసీఆర్ దీక్షా దివాస్ వల్లే తెలంగాణ రాష్ట్రానికి నిజమైన విజయ దివాస్ అని కేసీఆర్ సుదీర్ఘ పోరాటం వల్లే డిసెంబర్ 9న తెలంగాణ ప్రకటన అని ఆయన గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు నీల రవికుమార్, బిఆర్ఎస్‌వి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజు, నియోజకవర్గ అధ్యక్షులు కృష్ణ, రమేష్, లోహిత్‌రెడ్డి, మధు, చంద్రమౌళి, ఏసోబు, సత్యనారాయణ, సతీష్, నాగార్జున, పరమేష్, హరికృష్ణ, వెంకటేష్, రాజేష్, బీమా, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఎంజియు బాస్కెట్‌బాల్ మహిళా జట్టు ఎంపిక



ప్రజా పక్షం/నార్కట్ పల్లి: మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం కొట్టాయం కేరళ వేదికగా డిసెంబర్ 20 నుండి 24 తేదీల్లో జరగనున్న అంతర విశ్వవిద్యాలయ బాస్కెట్బాల్ పోటీలకు మహిళా జట్టును స్పోర్ట్స్ బోర్డు కోఆర్డినేటర్ డా శ్యాంసుందర్ ఆధ్వర్యంలో ఎంపిక చేశారు. సోమవారం ఎంపిక చేసిన జట్టులో నాగమణి,దివ్య, ద్విజ, భవాని సావిత్రి, పూజిత, ప్రవళిక, దివ్య, సాయి వర్షిత, శిరీష, వర్షిని, జెస్సికా చైతన్యాలు ఎంపికైనట్లు స్పోర్ట్స్ సెక్రటరీ డా హరీష్ కుమార్ తెలిపారు. ఈ ఎంపికలో జాయింట్ సెక్రెటరీ డా మురళి, డా శ్రీనివాస్ రెడ్డి, తదితర పిడీలు విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ భాష మార్చుకోవాలి



ప్రజాపక్షం/కోదాడ: మహిళ ప్రజాప్రతినిధుల పట్ల మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడిన భాష తీరును మార్చుకోవాలని కాంగ్రెస్ నాయకులు, తెలంగాణ ఉద్యమకారుడు రాయపూడి వెంకటనారాయణ అన్నారు. సోమవారం పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పవిత్రమైన అయ్యప్పస్వామి మాలలో ఉండి ఇష్టానుసారంగా మాట్లాడడం సరైంది కాదన్నారు. మహిళ ప్రజాప్రతినిధి పోటోలకు ఫోజులిస్తున్నారంటూ వాఖ్యానించడం సరైంది కాదని హెచ్చరించారు. నియోజకవర్గంలో దినదినాభివృద్ధి చెందుతుంటే చూసి ఓర్వలేక మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిపై సత్యఆరోపణలు చేస్తున్నారని చెప్పారు. అవినీతి, అక్రమాల బిఆర్ఎస్ ప్రభుత్వం వద్దనే ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారన్నారు.

## పెళ్లింట దొంగతనం



ప్రజాపక్షం/కోదాడ: పెళ్లింట దొంగతనం జరిగిన సంఘటన పట్టణంలోని శ్రీనివాసనగర్‌లో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కాలనీలోని కట్టకొమ్ముగూడెం రోడ్డులోని దశరథ అపార్ట్‌మెంట్ల్ జనార్దన్ రెడ్డి ఇటీవల తన కుమార్తె వివాహం జరిపారు. వ్రతం అనంతరం నిద్ర మలుపులకి అందరు ఇంటికి తాళం వేసి హైదరాబాద్‌కు వెళ్లారు. ఇంట్లో ఎవ్వరు లేకపోవడంతో గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి సిసి కెమెరాల వైర్లు తొలగించి బీరువా పగులకొట్టి రెండు తులాల బంగారం, 10 పట్టు చీర లు, సుమారు రూ. 50వేల నగదు చోరీ చేసినట్లు తెలిపారు. గతం లో కూడా ఇదే అపార్ట్‌మెంట్‌లో దొంగతనం జరిగినట్లు స్థానికులు తెలిపారు. విషయం తెలుసుకున్న పట్టణ ఎస్ఐ రంజిత్ రెడ్డి క్లూస్ టీం సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. బాధితుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

## క్రీడల్లో రాణించాలి



ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ హోల్డర్, వివిధ్న పాత్రాభినయ, రచయిత డాక్టర్ పెండెం కృష్ణ కుమార్ అన్నారు. సోమవారం పట్టణంలోని చింతలచెరువు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఆట వస్తువులు, మెడికల్ కిట్లు, దేశ, రాష్ట్ర చిత్రపటాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు స్నేహభావాన్ని పెంపొందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సతీష్ కుమార్, ఉపాధ్యాయులు ఆర్ రజిని, ఎండి మేహనజ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజాపక్షం/సూర్యాపేట: హోంగార్డ్స్‌ల వేతనంతో పాటు ఇతర సదుపాయాలు పెంచినందుకు సోమవారం పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి హోంగార్డులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు హోంగార్డ్స్‌లు మాట్లాడుతూ తమ దినభత్యం రూ. 921 నుండి వెయ్యికి పెంచడంతో పాటు వీక్లి పరేడ్ అలవెన్స్ నెలకు రూ. 100 నుండి రూ. 200లకు, విధి నిర్వహణలో సహజ మరణం పొందిన లేదా ప్రమాదవశాత్తు మరణించిన హోంగార్డుల కుటుంబానికి రూ. 5లక్షల ఎక్స్‌గ్రేషియా అందజేయడం హర్షణీయం అన్నారు. పెంచిన వాటిని 2025 జనవరి నెల నుండి అమలు చేస్తున్నట్లు తెలిపారు. తమ పట్ల ఆత్మీయతను చాటుతూ కీలక నిర్ణయం తీసుకున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.



# ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/తుంగతుర్తి:** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మెయిన్ రోడ్డు చౌరస్తాలో పార్టీ నాయకులు భారీ కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో పార్టీ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు పులి సత్తెమ్మ, అనూక్, ఉప్పల రాంబాబు, అజయ్, యాకన్న పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్ ఆదేశాల మేరకు హుజూర్‌నగర్ పట్టణ ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణం లోని ఇందిరాసెంటర్‌లో సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. హుజూర్‌నగర్ ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో రోగులకు పండ్లు,బ్రెడ్డు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సాముల శివారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్,దొంగరి వెంకటేశ్వర్లు,చింతకాయల రాము పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/సూర్యాపేట:** ప్రధానమంత్రి అయ్యే అవకాశం ఉన్న దేశాభివృద్ధి కోసం మాజీ యూపిఏ చైర్ పర్సన్ సోనియాగాంధీ గారు పదవిని త్యాగం చేశారని పిసిసి కార్యదర్శి చకిలం రాజేశ్వర్ రావు, పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్‌లు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను భారీ కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్, నాయకులు చెంచల శ్రీనివాస్, గండూరి రమేష్, బాలు గౌడ్, నాగుల వాసుపాల్గొన్నారు.



**ప్రజాపక్షం/ మర్రిగూడ:** సోనియమ్మ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ మండల కార్యాలయంలో సోమవారం పార్టీ అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్, నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెన్నమనేని రవీందర్ రావు ఆధ్వర్యంలో సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మేతరి యాదయ్య, మాల్ మార్కెట్ మాజీ చైర్మన్ పాల్వాయి అనిల్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్, నాయకులు వెంకటం పేట బాలయ్య, మాస శేఖర్, జమ్ముల వెంకటేష్ గండికోట హరికృష్ణ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్వాల్ రెడ్డి పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ హాలియా:** తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చిన సోనియమ్మ రుణం తీర్చుకోలేని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి అన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సోనియమ్మ జన్మదిన వేడుకలు



హాలియాలో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ కాకునూరి నారాయణ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గౌని రాజా రమేష్ యాదవ్, వైస్ చైర్మన్ గౌరవ సలహాదారుడు పిల్లి ఆంజనేయులు, నకిరేకంటి సైదులు , కౌన్సిలర్ ప్రసాద్ నాయక్,మైనార్టీ అధ్యక్షుడు మజహార్ మోయినీద్దీన్ పాల్గొన్నారు.







**ప్రజాపక్షం /నిడమనూరు:** నిడమనూరు మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ ఆవరణలో కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సోనియాగాంధీ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్మార్కెట్ అంకతి సత్యం పిసిసి డెలివరీ సభ్యుడు ముంగి శివ మారయ్య కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొండా శ్రీనివాస్ రెడ్డి, నర్సింగ్ విజయకుమార్, విశ్వనాధుల రమేష్, పగిళ్ల శివ, మే రెడ్డి వెంకటరమణ పాల్గొన్నారు.

**పిఏ పల్లి అంగడిపేట ఎక్స్ రోడ్ లో**

పిఏ పల్లి మండల అంగడిపేట ఎక్స్ రోడ్ లో కేంద్రంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు మండల పార్టీ అధ్యక్షులు వీరబోయిన ఎల్లయ్య, యువజన కాంగ్రెస్‌పిఏ పల్లి మండల అధ్యక్షులు కేతావత్ రమేష్ నాయక్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమలో కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వంగల వెంకట్ రెడ్డి, మేకల వెంకటయ్య. కోటి, భూతం సైదులు పాల్గొన్నారు.

**నార్కట్ పల్లిలో:** పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా కాంగ్రెస్ మండల అధ్యక్షులు బత్తుల ఉషయ్య సోనియమ్మ పుట్టిన రోజు సందర్భంగా కేకును కట్ చేసి, పార్టీ కార్యకర్తలతో సంబరాలు జరుపుకున్నారు. ఎంపిటిసి పాశం శ్రీనివాస్ రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షులు జేరిపోతుల భరత్, సట్టు సత్తయ్య పుల్లెంల అచ్చాలు, యానాల రాంరెడ్డి,దూదిమెట్ల



సత్తయ్య, చికెన్ యాదయ్య, పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/చిట్యాల:** సోనియా గాంధీ జన్మదిన వేడుకలను నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటి కేంద్రంలో సోమవారం కాంగ్రెస్ నాయకులు ఘణంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, పట్టణ శాఖ అధ్యక్షులు జడల చిన్నమల్లయ్య, నాయకులు శేపూరి యాదయ్య, పాటి మాధవరెడ్డి, వనం వెంకటేశ్వర్లు, రెమిడాల లింగస్వామి, బెల్లి సత్తయ్య, రెమిడాల మధు, పందిరి రమేష్, రంగా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/మోటకొండూర్:** తెలంగాణ ప్రధాత యుపిఏ ఛైర్పర్సన్ సోనియా గాంధీ 78వ జన్మదినాన్ని పురస్కరించుకొని యువజన కాంగ్రెస్ ఆలేరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి భూమాండ్ల మహేష్ ఆధ్వర్యంలో మోటకొండూర్ మండల కేంద్రంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుతూ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి శ్రీనివాస్, ఉపసర్పంచ్ రేగు శ్రీనివాస్, వార్డు సభ్యులు





కాంబోజ నాగరాజు, వంగపల్లి స్వామి, బాల్ద రాజు, రేగు ఆశోక్, గజరాజు సురేష్, భూమాండ్ల బంగారి, భూమాండ్ల చంద్ర శేఖర్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/తుర్కపల్లి:** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుక సందర్బంగా తెలంగాణ తల్లి చౌరస్తాలో కేక్ కట్ చేసి ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనలా చైతన్య మహేందర్ రెడ్డి, డైరెక్టర్ పట్టు నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు ధనవత్ భాస్కర్ నాయక్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/తిరుమలగిరి:** సోమవారం పట్టణంలో తెలంగాణ చౌరస్తాలో సోనియాగాంధీ 78వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ చాగంటి అనసూయరాములు, నాయకులు ధరావత్ జుమ్మిలాల్ నాయక్, జనార్ధన్, మహమ్మద్ హఫీజ్, లక్ష్మయ్య, ప్రేమ ప్రసాద్, దూపాటి మల్లయ్య, బర్ల సోమ నరసయ్య, రాజు న్నారు.



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** మండల కేంద్రంలోని చౌరస్తాలో సోమవారం మాజీ ఏఐసిసి అధ్యక్షురాలు, తెలంగాణ ప్రధాత శ్రీమతి సోనియా గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఊట్కురి వేమన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పిఏసిఎస్ చైర్మన్ డా. వేణుధర్‌రెడ్డి కాంగ్రెస్ నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం ప్రజలకు పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి సైదులు, పట్టణ అధ్యక్షుడు కైసర్‌ఖాన్, మాజీ జెడ్పిటిసి సలహాదారుడు పసునూరు యుగేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు రమావత్ రవినాయక్‌పాల్గొన్నారు.





**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** తెలంగాణ ప్రధాత సోనియా గాంధీ అని పలువురు కాంగ్రెస్ నాయకులు అన్నారు. సోని యాగాంధీ జన్మదినాన్ని పురస్కరించుకోని సోమవారం పార్టీ కార్యాలయంలో కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి అనంతరం ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణి చేశారు. కార్యక్రమంలో నాయకులు చిరుమర్రి కృష్ణయ్య, చిలుకూరి బాలు, గాయం ఉపేందర్‌రెడ్డి, పొదిల శ్రీనివాస్, ముదిరెడ్డి నర్సిరెడ్డి, బసవయ్య గౌడ్, పైడిమర్రి నరసింహారావు, పగిడి రామలింగయ్య, మహబూబ్‌అలీ, సలీం, ఆరిఫ్, హజార్ తదితరులు పాల్గొన్నారు. ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ 78వ జన్మదినాన్ని పట్టణంలోని ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు అంబటి సోమన్న ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.



**ప్రజాపక్షం/చండూరు:** చండూరులోని ఇందిరాగాంధీ చౌరస్తాలో కాంగ్రేస్ పార్టీ మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్ గౌడ్, కాంగ్రేస్ పార్టీ చండూరు మండల అధ్యక్షుడు కొరిమి ఓంకారం ఆద్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు కోడి గిరిబాబు, పల్లె వెంకన్నగౌడ్, ఎండి సుజాద్దీన్, జిల్లా నాయకులు డాక్టర్ కోడి శ్రీనివాసులు , దోటి వెంకటేశ్ యాదవ్ పాల్గొన్నారు.



ప్రజాపక్షం/భువనగిరిరూరల్: భువనగిరి మండలం తుక్కాపూర్ గ్రామంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడుమేకల మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ 79వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఎండీ.ఆవేస్ చిస్తి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్‌లు హాజరై హైస్కూల్‌లోని విద్యార్థులందరికీ నోటు పుస్తకాలను పంపిణీ చేశారు.

**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండలంలోని వెల్లంకి గ్రామంలో కాంగ్రెస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకల సందర్భగా కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు అయిటిపాముల పెద్దులు, మాజీ సర్పంచ్ పున్నా నరసింహా, మాజీ ఎంపీటీసీ శేఖర్ గౌడ్, పోచబోయిన పరమేష్, అరవింద్, గంజి చక్రపాణి, స్వామి, మిరియాల నరేష్, సాగర్ల నరసింహా తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా స్థానిక సుభాష్‌సెంటర్‌లో సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా కాంఎగ్రస్ నాయకులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణి చేశారు.







అడ్డగూడూరులో..